

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 215 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం, 05, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# అవినీతి సొమ్మంతా.. యాడపోతుంది!





అవినీతి నిరోధక శాఖ దాడులు సామాన్యుల పైన్నేనా

కేసుల వివరాలను ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారు

అసలైన అవినీతిపరులకు శిక్షలు ఎందుకు పడటం లేదు

అక్రమస్తుల సంపాదకులపై దాడులు ఎందుకు జరగడం లేదు

ఆదాయానికి మించిన ఆస్తిదారుల జాబితాలు ఎక్కడ

ప్రజా సొమ్మును, ప్రభుత్వ సొమ్మును పందికొక్కుల్లా మింగినోళ్ళంతా ఎందుకు తప్పించుకుంటున్నారు

కేసుల పురోగతిపై ఆధారాలను వెలుగులోనికి తెచ్చేదెన్నడు

పలు కేసులలో డబ్బులు తీసుకుని వదిలేస్తున్నట్లు వస్తున్న వదంతులకు సమాధానం ఎక్కడ ?

ఏసీబీకి పట్టుబడ్డ మహిళలను లొంగదీసుకుంటున్నట్లు నిందలు వస్తున్నాయి ?

రాష్ట్ర ఏసీబీ వ్యవస్థకు ప్రత్యేక సిబ్బంది ఉండాలి

సాధారణ పోలీస్ అధికారులే ఏసీబీలో కొనసాగడం నిజాయితీ తప్పట్లేదా ! : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అవినీతి అధికారుల భరతం పట్టడం కోసం అవినీతి నిరోధక శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందని డాక్టర్ బరిగెల పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి అధికారులపై ఎక్కువ శాతం రైట్స్ జరుగుతున్నాయని అవినీతికి పాల్పడుతున్న అధికారులను రెప్పపాటులో పట్టుకుంటూ కట్టుదిట్టమైన కేసులతో ఏసీబీ న్యాయస్థానం ముందు నిలబెడుతూ పలు ప్రభుత్వ శాఖలలో అవినీతిని నియంత్రించడానికి తీవ్రమైన కృషి చేస్తున్నారని తెలంగాణ ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. సామాన్య ప్రజలను వేధిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో సజావుగా జరగాల్సిన పనులకు లంచాలు తీసుకుంటూ లంచాలు ఇవ్వని పేద ప్రజలపై జులుం ప్రదర్శిస్తూ వాళ్లను ఇబ్బందులకు గురి చేసే సందర్భంలో సామాన్య ప్రజలు వాళ్లకు జరగాల్సిన న్యాయానికి గాను డబ్బులు చెల్లించుకోలేని పరిస్థితులలో ఆయా ప్రాంతాలలోని ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తూ అవినీతి అధికారులను పట్టిస్తుండడం ఆనవాయిదిగా మారిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో ఏసీబీ కేసులు పట్టుపడగా వాటిలో చాలా మట్టుకు న్యాయపరమైన విధానంలోనే అవినీతి అధికారులను పట్టుకున్నట్లుగా వెల్లడుగుతున్నప్పటికీ కొన్నిచోట్ల

- మిగతా 2లో..





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్







## ఎక్సైజ్ పోస్టులకు అర్రాస్!

ఒక్కో పోస్టుకు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు వసూళ్ల దందా

24 ఫోకల్ పోస్టులకు వేలంపాట

డీల్ వెనుక ఓ మంత్రి కార్యాలయం?

ప్రతిపాదనలు పక్కనపెట్టి కొత్త రూట్ - అధికారుల వాట్సాప్ గ్రూపుల్లో చర్చ

త్వరలో జరిగే ఎస్ఐ, సీఐ, ఏఈఎస్ బదిలీల్లోనూ ఇదే ప్లాన్ అమలుకు స్కెచ్!




3

## సత్యసాయి ఆస్పత్రిని సందర్శించిన విజయ్ దేవరకొండ

ఇక్కడ చిన్నారులకు హృద్రోగ చికిత్సలు చేయడం అభినందనీయం

సత్యసాయి స్కూల్ విద్య వల్లనే ఇంతటి వాడినయ్యానని వెల్లడి




3

## ఆహార కల్తీపై హెచ్-ఫాస్ట్ ఉక్కుపాదం

వంద రోజుల్లో 185 కేసులు నమోదు

121.87 టన్నుల కల్తీ ఆహార పదార్థాల స్వాధీనం



2

## మిడ్జిల్‌లో నాటిన మొక్క.. మహావృక్షమైంది

పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం

పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు

పాలమూరు బిడ్డలు పార పట్టగలరు..పాలన చేయగలరు

మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది

మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే

బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు

ఆకుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి

మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సిఎం రేవంత్ రెడ్డి

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# మిడ్జిల్‌లో నాటిన మొక్క..మహావృక్షమైంది

**పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం**
**పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు**
**పాలమూరు బిడ్డలు పార పట్టగలరు..పాలన చేయగలరు**
**మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది**
**మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే**
**బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు**
**ఆకుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి**
**మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సిఎం రేవంత్ రెడ్డి**



**మహబూబ్‌నగర్,జూలై4(జై భీమ్ న్యూస్):**

ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక ఓటర్ల జాబితాకు పార్టీల సహకారం!

**దోషరహిత జాబితా లక్ష్యంగా సజావుగా సర్ పక్రియ**
**క్షేత్రస్థాయిలో బీఎల్ఏలు కూడా చేయూతనివ్వాలి**
**ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో రెండు హెల్ప్ డెస్కుల ఏర్పాటు**
**ప్రజలు బీఎల్‌వోలతో పాటు వీటిని కూడా సద్వినియోగం చేసుకోవాలి**
**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూలై4(జై భీమ్ న్యూస్) :**

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పక్రియను ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహిస్తూ దోషరహిత ఓటర్ల జాబితాను రూపొందించడం లక్ష్యంగా కృషిచేస్తున్నామని, ఈ బృహత్తర కార్యక్రమంలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. శనివారం కలెక్టరేట్ హాల్‌లో సమగ్ర సవరణ పక్రియ నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సర్ పక్రియ తీరుతెన్నులను కలెక్టర్ వివరించారు. 17,13,445 ఓటర్లకు గాను పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు, వాటి డిజిటైజేషన్ తదితరాలను వివరించారు. పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు వెబ్‌సైట్లో సెర్ఛ్ యువర్ నేమ్ ఇన్ లాస్ట్ ఎస్ఐఆర్ ద్వారా 2002 ఎస్ఐఆర్ జాబితా నుంచి ఓటరు సమాచారం పొందే విధానాన్ని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. మ్యాపింగ్, ఎన్యూమరేషన్ ఫారాలు నింపే విధానంతో డిజిటైషన్ గురించి వివరించారు. ఓటర్లు ఫారాలు నింపడం, సమర్పించడంలో సహకరించేందుకు జిల్లాలోని 1,792 పోలింగ్ స్టేషన్ల పరిధిలో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం, సందేహాల నివృత్తి కోసం ఈ హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీఎల్ఏలు కూడా పక్రియపై ఉన్న అవగాహనతో క్షేత్రస్థాయిలో సహాయసహకారాలు అందించాలన్నారు. ఓటు భద్రత కోసమే ఈ సర్ పక్రియ చేపట్టడం జరిగిందని.. అర్హులైన ప్రతిఒక్కరూ జాబితాలో ఉండేలా స్వచ్ఛమైన జాబితా రూపకల్పనలో సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేసి.. వారి నుంచి సూచనలు స్వీకరించారు. మావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు పి.హరికృష్ణ (ఏఏపీ), కాకాని తరుణ్ (భాజపా), పి.డేనియల్ (బీఎస్‌పీ), డీవీ కృష్ణ (సీపీఎం), వై.ఆంజనేయరెడ్డి, జి.సుందర్ పాల్ (వైఎస్ఆర్‌సీపీ) తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి "సొమ్మంతా" యాడపోతుంది !









మొదటి పేజీ తరువాయి

అమాయకులైన మహిళలను వాళ్లకు గిట్టని వాళ్లు సమాచారం ఇవ్వడంతో వాళ్లను పట్టుకున్నట్లుగా వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన కేసుల వివరాలు తెలియజేస్తున్నాయన్నారు.కొన్నిచోట్ల ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ మహిళా అధికారులు వాళ్ల వద్ద ఎలాంటి అక్రమాస్తులు గాని అవినీతి ఆస్తులకుగానీ ఆనవాళ్లు దొరకపోవడంతో ఏసీబీ అధికారులే అవాక్కయ్యే సందిగ్ధంలో పడినటువంటి సందర్భాలు లేకపోలేదు అంటూ గుర్తు చేశారు.ప్రభుత్వ శాఖలలో అవినీతిని ప్రశ్నిస్తున్న అధికారులను కులాల రూపంలో కొంతమందిని మతాల రూపంలో కొంతమందిని అధికార బలం రూపంలో ఇంకొంతమందిని కక్షపూరితంగా పట్టుకుంటున్నారని వదంతులు వస్తున్న సందర్భంలో ప్రతి ప్రభుత్వ శాఖలో కిందిస్థాయి ఉద్యోగులను ఏసీబీ అధికారులకు పట్టిస్తూ ఏమీ తెలియనట్లుగా పలువురు అధికారులు అవినీతి కొనసాగించుకుంటున్నారన్నది కూడా తెలంగాణ ప్రజలు బలంగా నమ్ముతున్నారని గుర్తు చేశారు.అవినీతికి పాల్పడుతున్న అధికారులు వాళ్లు పట్టుబడుతున్న సందర్భాల్లో పట్టుబడ్డ సమయంలోనే నగదుతో పాటు విచారణ సందర్భంగా లభ్యమవుతున్న అత్యంత భారీ సొమ్ముతో పాటు బంగారు ఆభరణాలు ఆస్తులకు సంబంధించిన లావాదేవీలను అన్నిటిని ఏకకాలంలో సీజ్ చేస్తూనే రాష్ట్ర ఏసీబీ కోర్టుకు సమర్పిస్తూ ఉండగా ఇప్పటివరకు కొన్ని వేల కోట్ల రూపాయలను పట్టుకున్నారో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గణాంకాలు తెలియజేస్తున్నప్పటికిని సంవత్సర వారీగా వాటిపై ఇప్పటివరకు ఎక్కడ శ్వేత పత్రంతో కూడిన ఆధారాలు బయటికి రాకపోవడం తెలంగాణ ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు.కొన్ని జిల్లాల్లోనైతే దీర్ఘకాలికంగా పనిచేసిన అధికారులే ఒకే స్థానంలో పనిచేస్తూ వాళ్లకు గిట్టని అధికారులపై చెప్పుడు మాటలతో అకారణంగా పట్టుకుంటూ ఏసీబీ కార్యాలయ విధులను దుర్వినియోగపరుస్తు ఉంటున్నట్లుగా రాష్ట్ర ప్రజలు అనుమానిస్తున్నారు.కొన్ని జిల్లాల్లో పట్టుబడ్డ అధికారులపై కఠినంగా వ్యవహరించకుండా వాళ్లతో సయోధ్య కుదుర్చుకుంటూ చార్జిషీట్స్ వేయకుండా జాప్యాలు చేస్తూ కేసులు కొట్టివేత పడేవిధంగా సహకరిస్తూ పెద్ద మొత్తంలో లబ్ధి పొందుతున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో జరుగుతున్న కేసుల పురోగతి వివరాలు పలు రకాల అనుమానాలకు దారితీస్తున్నాయన్నారు.అవినీతి నిరోధక శాఖ అధికారులు అవినీతిపరులైన అధికారులను పట్టుకున్న సందర్భంలో చూపుతున్నటువంటి ప్రత్యేకత కేసులు పూర్తయ్యే వరకు అదే ప్రత్యేకతను కనపరచకపోవడం ఒకింత అనుమానాలకు దారితీస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సుదీర్ఘంగా పనిచేస్తున్న అధికారులు వాళ్లు పట్టుకున్న మహిళలను విచారణల పేరు మీద కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ పలుచోట్ల మహిళలను వేధిస్తున్నట్లు,కొన్నిచోట్ల మహిళలను రహస్యంగా లొంగ తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తపరుస్తున్నప్పటికిని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఒకే అధికారులను దీర్ఘకాలికంగా అవినీతి నిరోధక శాఖలో కొనసాగిస్తూ రాష్ట్ర ప్రజలకు పలు రకాల అనుమానాలను రేకెత్తించబడే విధంగా చేస్తుందని రాష్ట్ర ప్రజల ఆవేదనను గుర్తు చేశారు.ప్రతి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు సంబంధించిన కులస్తులు ఎంతటి అవినీతిలకు పాల్పడిన వాళ్లపై చర్యలు తీసుకోవడం లేదని అనుమానాలు మాత్రం క్షేత్రస్థాయిలో పెరిగిపోతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అవినీతి మాత్రమే ప్రధాన ప్రాతిపాదికన తీసుకోకుండా ఉద్యోగ ధర్మంలో భాగంగా ఉద్యోగంలో చేరినప్పుడు ఉన్నటువంటి ఆస్తులకు అధికారులుగా చలామణి కొనసాగిస్తూ సంపాదిస్తున్న ఆస్తులకు మధ్య ఏ విధమైనటువంటి వ్యత్యాసం కనబడుతుందో వాటినన్నింటిని క్షేత్రస్థాయిలో పసిగడుతూ ఆదాయానికి మించిన ఆస్తుల జాబితాలను ప్రతి కార్యాలయంలో వెలిక్కి తీసి అవినీతి అధికారుల భరతం పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.అక్రమాస్తుల సంపాదకులు,వ్యాపారవేత్తల రూపంలో సంపాదకులు,అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అత్యంత విలువైన సొమ్మును సంపాదిస్తున్న ప్రభుత్వ ఉన్నత అధికారులు,అవినీతికి మరిగి లెక్కలేనంత ఆస్తులు సంపాదించుకుంటున్న సందర్భాలు రాష్ట్రవ్యాప్తంగా ఉంటున్నప్పటికీ ప్రధానంగా విద్యాసంస్థలలో ప్రతి విశ్వవిద్యాలయాల అధికారులు,ప్రభుత్వ సొమ్మును దారిమల్లిస్తూ అక్రమ పద్ధతిలో సంపాదిస్తున్నారని దానికి తోడు వైద్యశాఖ అధికారులు కూడా అదే తరహాలో సంపాదిస్తున్నారని ఈ విధంగా ప్రస్తావిస్తూ పోతే రాష్ట్రంలో ప్రధాన శాఖలన్నీ అవినీతి మయంలో ఇరుక్కుపోయి ఆదాయానికి మించిన ఆస్తిదారులు వాళ్లు సంపాదిస్తున్న ఆస్తులను రహస్యంగా భద్రపరుచుకుంటూ తిరుగుతుండగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సాదాసీదా అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడుతూ వాళ్లే అవినీతి తిమింగలాలుగా గుర్తించబడుతూ అవినీతికి పాల్పడుతున్నట్లుగా ప్రజాక్షేత్రంలో బలమైన నిందలు మోయాల్సి వస్తుందన్నారు.అలాంటి చోట అవినీతి అధికారులను పట్టుకున్నామని బహిరంగంగా తెలుపుతున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలుగా సమాచారాలు ఇస్తున్నప్పటికిని రెవెన్యూ విద్య వైద్య మునిసిపల్ ఇరిగేషన్ రిజిస్ట్రేషన్ శాఖలలో ఉన్నతమైన అధికారులు అత్యున్నతమైన ఆస్తులు సంపాదిస్తున్న సంగతి రాష్ట్ర అవినీతి శాఖ అధికారులకు కనిపించకుండా పోవడం ఒకింత బాధగా ఉందన్నారు.రాష్ట్రంలో ప్రతి అధికారి వాళ్ళ వాళ్ళ ఆస్తులు జాబితాను,కుటుంబ సభ్యులలో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులైతే వాళ్లు కలిసి సంపాదించిన ఆస్తులను సంవత్సర వారి ఆదాయ రూపంలో గానీ ఆస్తుల వివరాలను వెల్లడించే ప్రయత్నంలో గాని పకడ్బందీ ఆధారాలు చూపెట్టాల్సింది పోయి లెక్కలేనంత ఆస్తులు దాచుకుంటూ సామాన్యులు చూపించే ఆస్తులను చూపిస్తూ అవినీతి అక్రమ ఆస్తులను కనిపించనివ్వకుండా తిరుగుతుండడం భరించరాని మోసం లాంటిదన్నారు.విద్యావ్యవస్థలో రెవెన్యూ వ్యవస్థలో రిజిస్ట్రేషన్ వ్యవస్థలో కోట్లకు కోట్ల రూపాయలు ఆదాయానికి మించిన ఆస్తిదారుల చేతుల్లోనికి రహస్యంగా వెళుతున్నాయన్న సంగతిని ఎవరు పసిగట్టలేకపోతున్నారన్నారు.

### ఏసీబీకి పట్టుబడుతున్న సొమ్ముపై స్పష్టత ఎక్కడ..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో దాడులు నిర్వహిస్తూ పట్టుకుంటున్న అవినీతి అధికారులను వాళ్ల దగ్గర నుండి సేకరిస్తున్న ఆస్తులను రాష్ట్ర ఏసీబీ కోర్టులో పొందుపరుస్తుండగా పొందుపరచబడిన సొమ్ముపై స్పష్టత రావాల్సి ఉంటుండగా రహస్య సమాచారం అంటూ దాటివేస్తున్నారని రాష్ట్ర ప్రజలు ఆందోళన చేరుతున్నారన్నారు.ప్రజాధనాన్ని ప్రభుత్వ ధనాన్ని అధికార దుర్వినియోగపరుస్తూ పట్టుబడుతున్న అవినీతి అధికారులు వాళ్లు సంపాదించుకున్న కోట్ల రూపాయలను ఏసీబీ అధికారులు వాటి వివరాలను ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో పొందుపరుస్తూనే కేసుల వివరాల పురోగతితో పాటు ఆస్తుల వివరాల పురోగతిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాల్సి ఉందని వాటిపై స్పష్టత రాక ప్రజలు తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.పట్టుబడ్డ సొమ్మును ఏ బ్యాంకులలో డిపాజిట్ చేస్తున్నారో ఏ ఏ కోర్టులలో పొందుపరుస్తున్నారో స్పష్టంగా తెల్పాల్సిన అవసరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర అవినీతి శాఖ అధికారులకు ఉందన్నట్లుగా గుర్తు చేశారు.రాష్ట్రంలో పట్టుబడుతున్న ఏసీబీ కేసులలో చాలా కేసులు వీగిపోతున్నాయని ప్రజలకు అపోహాలు వస్తుండగా ఏసీబీకి పట్టుబడ్డ ప్రతి అధికారి స్వల్ప కాలంలోనే తిరిగి ఉద్యోగం పొందుకుంటూ పదోన్నతులు పొందుకుంటూ యధావిధిగా అవినీతి సొమ్మును పోగు చేసుకుంటున్నారని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న కాంట్రాక్టులలో ఇరిగేషన్, హౌసింగ్ అధికారులు వేల కోట్ల ఆస్తులు సంపాదిస్తున్నట్లు రాష్ట్ర ప్రజలు తీవ్రమైన అనుమానాలను వ్యక్తం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టుల రూపంలో సంతకాలు చేయడానికి కాంట్రాక్టర్ల దగ్గర లంచాలుగా తీసుకుంటూ సంపాదించుకుంటున్న సొమ్ము లెక్కల్లోనికి రావాలని ప్రజలు అడుగుతున్నట్లు గుర్తు చేశారు.హౌసింగ్ ఇరిగేషన్ అధికారులు ఇప్పటివరకు ఎంతమంది ఏసీబీకి పట్టుబడ్డారో వాళ్ళ ఆస్తుల వివరాలను వాళ్ళ ప్రస్తుత స్థితిగతులను వాళ్ళ పదోన్నతులను క్షుణ్ణంగా ప్రజాక్షేత్రంలో పొందుపరచాల్సిన అవసరం ఉందన్నారు.ఏసీబీకి పట్టుబడిన కేసులలో నో అబ్జెక్షన్స్ పొందుకునే సందర్భంలో ఎక్కువ శాతం లావాదేవీలు జరుగుతున్నాయని ప్రజలకు కలుగుతున్న అనుమానాలను నివృత్తి పరిచే విధంగా ప్రతి జిల్లాలోని ఏసీబీ అధికారులు వాళ్లు పట్టుకున్న అవినీతి అధికారుల జాబితాలతో పాటు ఆస్తుల వివరాలపై నిజాయితీతో కూడిన శ్వేత పత్రాన్ని విడుదల చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పోలీస్ శాఖలో పనిచేస్తూ అవినీతి నిరోధక శాఖలో పనిచేసే అధికారుల పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని దాన్ని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.అవినీతి నిరోధక శాఖ సిబ్బంది గానీ అధికారులు గానీ ప్రత్యేకమైన సిబ్బందిగా ఏర్పరచుకుంటే గాని అవినీతి నిరోధక శాఖపై ఉన్నటువంటి అపోహాలు పూర్తిగా తొలగిపోయే ఆస్కారం ఉంటుందన్నారు.

### ప్రత్యేక సిబ్బంది ప్రభుత్వ బాధ్యత..

రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖకు చెందిన అధికారులను అవినీతి నిరోధక శాఖ వ్యవస్థలో కొనసాగించడం వల్ల రాష్ట్ర ప్రజలకు పొంతన లేని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు.శాంతి భద్రతలను పరిరక్షించే అధికారులు అవినీతి నిరోధక శాఖ కార్యాలయాల్లో విధులు నిర్వహించడం వల్ల ప్రజలకు అవినీతి నిరోధక శాఖ వ్యవస్థపై పెద్దగా విశ్వాసం లేకుండా పోతుంది అనేది ప్రజా విశ్వాసంగా భావించాల్సి ఉందన్నారు.ఈ సందర్భంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ ఐపీఎస్ రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ నిర్వహించబోయే కొత్త నోటిఫికేషన్ లలో ఏసీబీ కార్యాలయానికి ప్రత్యేకమైన సిబ్బందిని నియమిస్తూ తగు చర్యలు చేపట్టాలని ఉద్యోగంలో చేరుతున్నది మొదలుకొని పదవి విరమణ పొందే వరకు అవినీతి నిరోధక శాఖలోనే కొనసాగే విధంగా తగు జాగ్రత్తలు చేపట్టగలిగితే రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖకు ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని దానితోపాటు నిజాయితీకి నిష్పక్షపాతానికి మారుపేరుగా నిలుస్తుందనే విశ్వాసం ప్రజల్లో పెద్ద మొత్తంలో బలపడే ఆస్కారం ఉందన్నారు. అదే నేపథ్యంలో ప్రతి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ నియమాలకు విరుద్ధంగా సంవత్సరాల కాలం పాటుగా ఆయా ప్రాంతాల్లో ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ పైరవీలతో తమ తమ స్థానాలను కాపాడుకుంటున్న అధికారులను ఇతర ప్రాంతాలకు మారుస్తూ అవినీతి నిరోధక శాఖను పటిష్ట పరచాల్సిన అవసరం ఉందన్నారు.అంతేకాకుండా ఈ మధ్యకాలంలో అవినీతి నిరోధక శాఖకు చెందిన ఒక అధికారి అదే శాఖకు లంచం తీసుకుంటూ పట్టుపడడం గమనించదగ్గ విషయమైనప్పటికిని రాష్ట్రంలో అవినీతి అనేది ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో విచ్చలవిడిగా పెరిగిపోతుండగా అవినీతిని నియంత్రించడానికి అవినీతిని అరికట్టడానికి అవినీతి అధికారులను భరతం పట్టడం కోసం,అవినీతి నిరోధక శాఖలో ప్రత్యేకమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని తద్వారా రాష్ట్ర ప్రజలకే కాకుండా అవినీతి నిరోధక శాఖ బలోపేతం చెందుతూ రాష్ట్ర ప్రజలందరికీ బలమైన విశ్వాసాన్ని కనపరుస్తుందని అదే సందర్భంలో ప్రభుత్వ కార్యాలయాలు పనిచేస్తున్న అవినీతి అధికారులు ఉన్నత స్థాయిలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు భయపడే ఆస్కారాలు ఉంటాయని గుర్తు చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా



# ఎక్సైజ్ పోస్టులకు అఱ్ఱాస్!

**ఒక్కో పోస్టుకు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు వసూళ్ల దందా**
**24 ఫోకల్ పోస్టులకు వేలంపాట**
**డీల్ వెనుక ఓ మంత్రి కార్యాలయం?**
**ప్రతిపాదనలు పక్కనపెట్టి కొత్త రూట్ - అధికారుల వాట్సాప్ గ్రూపుల్లో చర్చ**
**త్వరలో జరిగే ఎస్ఐ, సీఐ, ఏఈఎస్ బదిలీల్లోనూ ఇదే ప్లాన్ అమలుకు స్కెచ్!**

**హైదరాబాద్,జూలై 4 (జై భీమ్ న్యూస్ )**

"రండి బాబూ రండి... ఇదే మంచి అవకాశం... వేలంలో డబ్బు కొట్టండి... మీకు కావాల్సిన చోటుకు పోస్టింగ్ పట్టండి..." అన్నట్టుగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖలో పోస్టింగుల వ్యవహారం నడుస్తోందన్న చర్చ తీవ్రంగా సాగుతోంది. రాష్ట్రంలోని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరింటెండెంట్ల పోస్టులను ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో పెట్టి అమ్మేసిందా? ఫోకల్ పోస్టులుగా భావించే రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పోస్టులకు వేలంపాట నిర్వహించారా? దాదాపు 24 పోస్టులను ఒక్కో అధికారి రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు చెల్లించి దక్కించుకున్నారా? అందుకే హైదరాబాద్ చుట్టుపక్కల పోస్టుల్లోనే వారిని నియమించారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం కోకాపేట, రాయదుర్గం,గచ్చిబౌలి వంటి విలువైన భూములను మాత్రమే కాదు... విలువైన ఎక్సైజ్ పోస్టులను కూడా వేలం వేసిందనే చర్చ శాఖ వర్గాల్లో నడుస్తోంది. కానిస్టేబుళ్ల బదిలీల్లో అవినీతి ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకున్న ప్రభుత్వం, ఉన్నతాధికారుల పోస్టుల విషయంలో మాత్రం వేలంపాట జరిగిందనే ఆరోపణలు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు, అధికారుల వాట్సాప్ గ్రూపుల్లో చర్చనీయాంశంగా మారాయి. గత డిసెంబర్‌లో ఎక్సైజ్ శాఖలో 14 మంది డిప్యూటీ కమిషనర్లు, 19 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 35 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లకు పదోన్నతులు ఇచ్చారు. అయితే ఈ 68 మందికి జూన్ నెల వరకు పోస్టింగులు ఇవ్వలేదు. అనంతరం ప్రభుత్వం నుంచి కమిషనర్‌కు బదిలీలపై ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. దీంతో కమిషనర్ హరికిరణ్ అధికారుల గత పనితీరు, పని చేసిన స్టేషన్లు, ప్రభుత్వానికి తెచ్చిన ఆదాయం తదితర అంశాల ఆధారంగా వారిని వెరీ గుడ్, గుడ్, బ్యాడ్ అనే మూడు కేటగిరీలుగా విభజించి, ఫోకల్ -- నాన్ ఫోకల్ బదిలీల ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపినట్లు తెలుస్తోంది. అక్కడ కొన్ని మార్పులు చేసి ఫైల్‌ను కీలక మంత్రి కార్యాలయానికి పంపినట్లు సమాచారం.

**ఇక్కడే అసలు కథ మొదలు...**

మంత్రి కార్యాలయం కమిషనర్ ప్రతిపాదనలను యథాతథంగా ఆమోదించి ఉంటే ఎలాంటి వివాదం ఉండేది కాదని, కానీ ఆ ప్రతిపాదనల కాపీని ఉద్దేశపూర్వకంగా ఎక్సైజ్ అధికారులకు వాట్సాప్ ద్వారా లీక్ చేసినట్లు సమాచారం. దీంతో ఎవరికీ ఏ పోస్టు వస్తుందో ముందుగానే తెలిసిపోయిందని, అదే సమయంలో బదిలీల ప్రక్రియను దాదాపు 13 రోజుల పాటు నిలిపివేశారని ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవధిలో అధికారులు పైరవీల కోసం మంత్రి కార్యాలయాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. ముఖ్యంగా ఇప్పటికే ఉమ్మడి సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలతో పాటు ఇతర ఫోకల్ పోస్టుల్లో పనిచేసి ఆర్థికంగా బలపడిన అధికారులే మళ్లీ అదే ప్రాంతాల్లో పోస్టింగుల కోసం తీవ్రంగా ప్రయత్నించినట్లు తెలుస్తోంది. రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు, క్యూర్ సిటీ పరిధిలోని పోస్టులకు ఎక్కువ డిమాండ్ ఏర్పడటంతో మంత్రి కార్యాలయం వేలంపాట నిర్వహించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోస్టు స్థాయిని బట్టి ఒక్కో అధికారి రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు చెల్లించి పోస్టులు దక్కించుకున్నట్లు శాఖలో ప్రచారం జరుగుతోంది.

**అనుమానిత పోస్టులు ఇవే...**

రంగారెడ్డి, సంగారెడ్డి, క్యూర్ సిటీ, హైదరాబాద్ పరిధిలోని పలు పోస్టులపై ఎక్సైజ్ శాఖలో చర్చ జరుగుతోంది. వాటిలో డీసీ రంగారెడ్డి, డీసీ క్యూర్, డీసీ మల్కాజిగిరి, డీసీ మహబూబ్‌నగర్, డీసీ సంగారెడ్డి, డీసీ సైబరాబాద్, ఏసీ రంగారెడ్డి, ఏసీ సంగారెడ్డి, ఏసీ మల్కాజిగిరి, ఏసీ సైబరాబాద్, ఏసీ హైదరాబాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎల్‌బీనగర్, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, సంగారెడ్డి, సికింద్రాబాద్, ఫ్యూచర్ సిటీ, అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి, మల్కాజిగిరి, సంగారెడ్డి, ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ తదితర పోస్టులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే తరహాలో త్వరలో జరిగే ఎక్సైజ్ ఎస్ఐ,సీఐ, ఏఈఎస్ పోస్టులకు కూడా వేలం నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు శాఖలో చర్చ జరుగుతోంది.



# ఆహార కల్తీపై హెచ్-ఫాస్ట్ ఉక్కుపాదం

**వంద రోజుల్లో 185 కేసులు నమోదు 121.87 టన్నుల కల్తీ ఆహార పదార్థాల స్వాధీనం**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఆహార కల్తీ ముఠాలపై హైదరాబాద్ నగర పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో ఆహార కల్తీని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఆహార కల్తీ నిఘా బృందం (హెచ్-ఫాస్ట్) వంద రోజుల్లోనే విశేష ఫలితాలను సాధించింది. ఈ ఏడాది మార్చి 19న ప్రారంభమైన ఈ ప్రత్యేక విభాగం ఇప్పటివరకు నగరవ్యాప్తంగా 185 కేసులు నమోదు చేసి, సుమారు 121.87 టన్నుల కల్తీ, నాణ్యతలేని ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుంది. టాస్క్‌ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో 36 మంది అధికారులు, సిబ్బందితో పనిచేస్తున్న హెచ్-ఫాస్ట్ బృందం జీహెచ్ఎంసీ, ఆహార భద్రత, పశు సంవర్ధక శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆకస్మిక తనిఖీలు, ప్రత్యేక దాడులు నిర్వహిస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే కల్తీ వ్యాపారులపై రాజీలేని పోరాటం కొనసాగిస్తోంది. ఈ వంద రోజుల్లో రాజేంద్రనగర్ జోన్‌లో అత్యధికంగా 55 కేసులు నమోదు కాగా, గోల్కొండ జోన్‌లో 44, సికింద్రాబాద్‌లో 35, చార్మినార్‌లో 21, శంషాబాద్‌లో 13, జూబ్లీహిల్స్‌లో 12, ఖైరతాబాద్‌లో 5 కేసులు నమోదయ్యాయి. తనిఖీల్లో భారీ మొత్తంలో కల్తీ ఆహార పదార్థాలు స్వాధీనం అయ్యాయి. వాటిలో 27,024 కిలోల కల్తీ అల్లం--వెల్లుల్లి పేస్ట్, 25,845 కిలోల రసాయనాలతో మగ్గబెట్టిన పండ్లు, 60 టన్నులకు పైగా చికెన్ వ్యర్థాలు, సుమారు 15 టన్నుల నాణ్యతలేని చికెన్, మాంసం, 9,260 కిలోల నిల్వ పచ్చళ్లు, 4,030 కిలోల కల్తీ కోవా, 3,897 కిలోల నకిలీ టీ పొడి, 3,260 కిలోల కల్తీ క్రీమ్, 2,706 కిలోల నాణ్యతలేని డ్రైఫ్రూట్స్, ఖర్జూరాలు, 2,500 కిలోల కల్తీ పెరుగు, 1,514 కిలోల కల్తీ పనీర్, 530 కిలోల కల్తీ నెయ్యి, 120 కిలోల నాణ్యతలేని ఫ్రైడ్ చికెన్‌తో పాటు ఐస్‌క్రీమ్‌లు, బిస్కెట్లు, ఆర్‌ఓ నీటి ప్లాంట్లు, జంక్ ఫుడ్ కేంద్రాలకు సంబంధించిన మరిన్ని కేసులు వెలుగులోకి వచ్చాయి. అదేవిధంగా, తదుపరి చర్యల కోసం మొత్తం 247 కేసులను జీహెచ్ఎంసీ ఆహార భద్రత అధికారులకు బదిలీ చేశారు. వీటిలో పనీర్ విక్రయ కేంద్రాలు, సమోసా తయారీ కేంద్రాలు, నీటి ప్యాకింగ్ యూనిట్లు, మసాలా తయారీ కేంద్రాలు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, హాస్టళ్లు, మాంసం దుకాణాలు, ఐస్ తయారీ కేంద్రాలు తదితర సంస్థలపై నమోదైన కేసులు ఉన్నాయి. ఆహార కల్తీ కేవలం వ్యాపార మోసం మాత్రమే కాదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఘోర నేరమని హైదరాబాద్ పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ స్పష్టం చేశారు. కల్తీ ఆహారం వల్ల కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్, గుండె సంబంధిత సమస్యలు, చిన్నారుల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అవసరమైతే కల్తీ మాఫియాపై నిర్బంధ చట్టం కింద కూడా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఆహార కల్తీని అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలు లేదా అపరిశుభ్ర పరిస్థితుల్లో ఆహారం తయారవుతున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు లేదా హెచ్-ఫాస్ట్ హెల్ప్‌లైన్ 8712661212కు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన ఆహారం అందించడం లక్ష్యంగా హెచ్-ఫాస్ట్ బృందం భవిష్యత్తులో కూడా మరింత కఠినంగా తనిఖీలు కొనసాగిస్తుందని హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు.

# సత్యసాయి ఆస్పత్రిని సందర్శించిన విజయ్ దేవరకొండ

**ఇక్కడ చిన్నారులకు హృద్రోగ చికిత్సలు చేయడం అభినందనీయం**
**సత్యసాయి స్కూల్ విద్య వల్లనే ఇంతటి వాడినయ్యానని వెల్లడి**

**సిద్దిపేట,జూలై4(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని కొండపాక సత్యసాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీమంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు. తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనదని కొనియాడారు. కరోనా సమయంలో వేలాది మందికి సాయం అందించారని గుర్తుచేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సత్యసాయి స్కూల్లోనే విజయ్ దేవరకొండ చదివారన్నారు. ఇక్కడ కులం, మతం లేదని.. ఆపదలో ఉన్న పిల్లలకు సేవలందిస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. అనంతపురంలో ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన వ్యవస్థ ఎన్నో రకాల సేవలందిస్తోందని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. 'ఈరోజు నేను ఇలా ఉన్నానంటే సత్యసాయి స్కూల్లో అందించిన విద్యే కారణం. కొందరు వ్యక్తులు చూపించే ప్రేమ, దయ వల్ల అనేక మంది జీవితాలు మారిపోతాయి. అలాంటి ప్రేమను చూపించిన గొప్ప వ్యక్తి సత్యసాయి. ఇక్కడ చికిత్స పొందిన చిన్నారులు రేపు ఎలాంటి మార్పులు తీసుకొస్తారో సమాజం చూస్తుంది. ఒక లీడర్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంతానికి, పిల్లల వైద్యానికి ఎంతో మేలు చేస్తోంది. హరీశ్ రావు తీసుకున్న నిర్ణయం, శ్రమ వల్ల ఇంత గొప్ప ఆస్పత్రి ఇక్కడికి వచ్చింది. చైర్మన్ శ్రీనివాస్, ఆయన వైద్య బృందం చేస్తున్న సేవలు వెలకట్టలేనివి' అని విజయ్ దేవరకొండ కొనియాడారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గుండె చికిత్సలు పొందుతున్న చిన్నారులతో వారిద్దరూ కాసేపు సరదాగా గడిపి ముచ్చటించారు. తనకు హరీష్ రావు అన్న అంటే ఎంతో అభిమానమని, ఆయన్ను 'సిద్ధిపేటకా షేర్' అని సంబోధిస్తూ కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా, నిస్వార్థంగా పిల్లల గుండె జబ్బుల నివారణకు మరియు సమాజ సంక్షేమం కోసం హరీష్ రావు చేస్తున్న కృషి అభినందనీయమని విజయ్ దేవరకొండ కొనియాడారు. పేద పిల్లల గుండె ఆపరేషన్లకు ఆయన అందిస్తున్న సాయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇలాంటి నాయకులు జనరేషన్‌కు ఒక్కరే ఉంటారని ప్రశంసించారు. చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో పాల్గొనడం, హరీష్ రావు చేస్తున్న ప్రజా సేవను ప్రత్యక్షంగా చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# విద్యా దానం దైవసేవతో సమానం

**పేద విద్యార్థుల విద్యా బాధ్యత మనందరిదీ.**
**పేద విద్యార్థులను గుర్తిద్దాం ప్రభుత్వ పాఠశాలలకు పంపిద్దాం.**
**పుస్తక సౌకర్యాలను కల్పించడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలి.**
**పేద విద్యార్థులను ఆదుకోవడంలో మహోన్నత విశ్వాసం దాగి ఉంది.**
**విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడం ఎంతో అవసరం.**
**కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి.**



**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండలోని శాయంపేట ప్రభుత్వ అర్బన్ డిప్రైవ్డ్ అనాధ, వీధి బాలల ఆశ్రయం పిల్లలకు నోట్ బుక్స్, ఉచితంగా అందించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పేదరికము ఎప్పుడు విద్యకు ఆటంకము కారాదని భావించి పేద పిల్లలకు విద్యకు సహకరించాలని ఇది దైవసేవతో సమానం అన్నారు, సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో భాగస్వామ్యంఅవడానికే ఈ కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడమే కాక ఫీజులు సైతం కడుతున్నామని విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు, ఒకరి విద్యకు సహకరించడం అంటే ఓ కుటుంబాన్ని అభివృద్ధిపరచడమే అన్నారు, విద్యాదానం మహ దానం అని ప్రతి ఒక్కరూ పేద పిల్లలకు తోచిన మేర సహాయము చేయాలని అన్నారు, పిల్లలకు విద్య తోపాటు మంచి నడవడిక అవసరం అని, ప్రణాళిక బద్దంగా క్రమశిక్షణతో లక్ష్యసాధన చేసి విజయం సాధించాలని,విద్యని కష్టంగా కాక ఇష్టంగా చదవాలని, విద్య విజ్ఞజణాన్నే కాక ఆర్థికంగా మెరుగుపరచి ఉన్నత శిఖరాలు చేరుస్తుందని పిల్లలకు చదువు విలువ తెలియ చేసారు, బడి వయస్సు పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి, ప్రిన్సిపాల్ దీప ప్రసన్నకుమార్ ,రాఘవా టీచర్స్, విద్యార్దులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.డాక్టర్ అనితా రెడ్డి అనురాగ్ సొసైటీ చైర్మన్ కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు.

# టీజీ సీపీజీఈటీ--2026కు రాష్ట్రవ్యాప్తంగా భారీ స్పందన

**52,696 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు.. 9 విశ్వవిద్యాలయాల 44 పీజీ కోర్సులకు ప్రవేశ పరీక్షలు.. అన్ని ఏర్పాట్లు పూర్తి**

**వరంగల్, 4 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న టీజీ సీపీజీఈటీ--2026 (టీజీ సీపీజీఈటీ --2026) ప్రవేశ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఈ ఏడాది మొత్తం 52,929 దరఖాస్తులు అందగా, పూర్తి దరఖాస్తులు సమర్పించిన 52,696 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీ సీపీజీఈటీ--2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ కట్లా తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలోని 9 విశ్వవిద్యాలయాల్లోని 44 పీజీ కోర్సులకు ప్రవేశాల కోసం ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 262 మంది అబ్జర్వర్లను నియమించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 16,588 మంది పురుషులు, 36,104 మంది మహిళలు, 4 మంది ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులు ఉన్నారు. మొత్తం దరఖాస్తుల్లో 233 మంది పూర్తి దరఖాస్తులు సమర్పించకపోవడంతో పరీక్షకు అర్హత పొందలేదు. విద్యార్థుల ఆసక్తిని బట్టి చూస్తే ఎం.కాం కోర్సుకు 4,505 మంది అత్యధికంగా దరఖాస్తు చేశారు. అనంతరం ఎంఎస్సీ బయోకెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, ఫోరెన్సిక్ సైన్స్, జెనెటిక్స్ ఢ మైక్రోబయాలజీకి 3,568 మంది, ఎంఏ ఇంగ్లీష్‌కు 3,530 మంది, ఎంఎస్సీ జూలజీకి 3,417 మంది, ఎంఎస్సీ కెమిస్ట్రీకి 3,293 మంది, ఎంఏ తెలుగు కోర్సుకు 2,946 మంది, ఎంఏ పొలిటికల్ సైన్స్‌కు 2,681 మంది దరఖాస్తు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 9 నగరాల్లో 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో హైదరాబాద్‌లో 6 కేంద్రాల్లో 28,212 మంది అభ్యర్థులు పరీక్ష రాయనుండగా, కరీంనగర్‌లో 6,359 మంది, వరంగల్‌లో 5,252 మంది, ఖమ్మంలో 4,051 మంది, మహబూబ్‌నగర్‌లో 3,932 మంది, నిజామాబాద్‌లో 2,423 మంది, నల్గొండలో 1,432 మంది, ఆదిలాబాద్‌లో 768 మంది, కోదాడలో 267 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. కేటగిరీ వారీగా చూస్తే బీసీ-డీ విభాగంలో 10,877 మంది అత్యధికంగా దరఖాస్తు చేయగా, బీసీ-బీ 8,715 మంది, ఎస్సీ గ్రూప్--2లో 7,845 మంది, ఎస్టీలో 7,033 మంది, బీసీ-ఈలో 4,495 మంది, ఎస్సీ గ్రూప్--3లో 4,489 మంది, ఓసీలో 4,386 మంది, బీసీ-ఏలో 4,219 మంది, ఎస్సీ గ్రూప్--1లో 357 మంది, బీసీ-సీలో 280 మంది అభ్యర్థులు ఉన్నారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. పరీక్ష కేంద్రానికి హాల్‌టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, బ్లాక్ లేదా బ్లూ బాల్‌పాయింట్ పెన్ తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు. బయోమెట్రిక్ నమోదు కోసం నిర్దేశిత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే టీజీ సీపీజీఈటీ--2026 పరీక్షల నిర్వహణకు కాకతీయ విశ్వవిద్యాలయం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ కట్లా తెలిపారు.

# అరుణోదయ నాగన్న మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

**కాకతీయ విశ్వవిద్యాలయం వద్ద పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఘన నివాళి**




**హనుమకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

విప్లవ రచయిత, ప్రజా గాయకుడు అరుణోదయ నాగన్నకు పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు వద్ద ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ, అరుణోదయ నాగన్న విప్లవోద్యమానికి ఊపిరిలాంటి వ్యక్తి అని కొనియాడారు. తన గళంతో గోదావరి లోయ పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, విప్లవ అమరవీరుల త్యాగాలను పాటల రూపంలో ప్రజలకు చేరవేశారని అన్నారు. నాగన్న పాటల స్ఫూర్తితో అనేక మంది యువకులు ఉద్యమాల వైపు అడుగులు వేసి, పీడిత, తాడిత ప్రజల హక్కుల కోసం పోరాటాల్లో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన రచించిన, ఆలపించిన పాటలు ఉద్యమానికి నూతన ఉత్సాహాన్ని నింపాయని, తెలంగాణ ఆకాంక్షలను ప్రజల్లో బలంగా వినిపించేలా చేశాయని తెలిపారు. ముఖ్యంగా "రామారావు అన్న", "చికాగో నగరాన లింగన్న" వంటి పాటలు యువతలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించాయని గుర్తు చేశారు. అరుణోదయ నాగన్న మరణం విప్లవోద్యమానికి తీరని లోటని, ఆయన ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగవీటి మోహన్, రమణ, విశ్వవిద్యాలయ నాయకులు రాజేష్, రాంబాబు, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొని అరుణోదయ నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల




**హన్మకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేని అభ్యర్థులకు అవకాశం కల్పిస్తూ కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం (సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ - సీడిఓఈ) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ విషయాన్ని కేంద్ర సంచాలకులు ఆచార్య బి. సురేష్ లాల్ వెల్లడించారు. అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), డిప్లొమా, సర్టిఫికేట్, ఓరియంటేషన్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జూలై 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కాకతీయ విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి కోర్సుల వివరాలు, బోధనా మాధ్యమం, కోర్సుల వ్యవధి, అర్హతలు, ఫీజు నిర్మాణం తదితర సమాచారాన్ని పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమకు అనుకూలంగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో నిర్ణీత ఫీజు చెల్లించి దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. దూర విద్యా విధానం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి ఇది మంచి అవకాశమని పేర్కొన్న ఆచార్య బి. సురేష్ లాల్, అర్హులైన అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఐపీ కేసు నేపథ్యంలో బహిరంగ ప్రకటన విడుదల

**జనగామ, 4 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా శాయంపేటకు చెందిన చిదురాల శ్రీనివాస్ తరఫున జనగామలోని గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపీ నెం. 04/2026గా ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ (ఐపీ) దాఖలు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాదులు బహిరంగ ప్రకటనలో వెల్లడించారు. ఈ కేసులో లక్కర్స్ విజయ, శ్రీరామ్ సదయ్య, కందారపు సిద్ధులు, కొత్తపెల్లి జనార్ధన్, వెల్దండి హేమలత, కొక్కుల కృష్ణయ్య, గార్లపాటి శ్రీధర్, పైడాకుల కుమారస్వామి, గోల్కొండ శేఖర్, కడారి సువర్ణ, సుద్దాల నాగరాజు, మీర్జా ఇమామ్ బేగ్, గండ్రాతి లక్ష్మీనారాయణ, పోలాస రాజయ్య, చిదురాల నాగేశ్వర్, ఎస్.కె. అక్బర్, ఎం.డి. యాకూబ్ అలీ, మండల సుజాత తదితరుల పేర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు లేదా చట్టపరమైన క్లెయిమ్‌లు ఉంటే, సంబంధిత న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టబద్ధంగా తమ వాదనలు వినిపించాలని న్యాయవాదులు సూచించారు. అదేవిధంగా, కేసు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో చిదురాల శ్రీనివాస్ లేదా ఆయన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా వేధించడం, ఇంటికి లేదా ఉద్యోగ స్థలానికి వెళ్లి బెదిరించడం, దాడులకు పాల్పడడం లేదా అసభ్య పదజాలంతో ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరంగా పరిగణించబడే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ న్యాయస్థానం ద్వారానే తమ హక్కులను వినియోగించుకోవాలని కోరారు. ఈ బహిరంగ ప్రకటనను అడ్వకేట్లు గొంగడి నరసింహ, చీర భరత్ కుమార్ సెల్ 9440308252 విడుదల చేశారు.

# డిజిటల్ మోసాలకు చెక్.. వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం





**డిజిటల్ యుగంలో చట్టపరమైన రక్షణ, బాధ్యతాయుతమైన వినియోగమే భద్రతకు మార్గం: ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్**

**వరంగల్, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ప్రపంచంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవడం, సైబర్ మోసాల నుంచి అప్రమత్తంగా ఉండడం ప్రతి పౌరుడి బాధ్యత అని ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్ పేర్కొన్నారు. డిజిటల్ సేవల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో చట్టపరమైన అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం, సురక్షిత డిజిటల్ లావాదేవీలపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినియోగదారుల్లో డిజిటల్ చైతన్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ రూపొందించిన "డిజిటల్ ప్రపంచంలో వినియోగదారుల హక్కులు" పుస్తకాన్ని శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణిలకు అందజేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషన్ ప్రతినిధులు డిజిటల్ భద్రత, వినియోగదారుల హక్కులు, సైబర్ నేరాల నివారణపై పలు కీలక అంశాలను వివరించారు. డా. సాయి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఆన్‌లైన్ షాపింగ్, యూపీఐ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఈ-కామర్స్, ప్రభుత్వ డిజిటల్ సేవలు, మొబైల్ యాప్‌ల వినియోగం విస్తృతంగా పెరిగిందన్నారు. అదే స్థాయిలో సైబర్ నేరగాళ్లు కూడా కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నకిలీ వెబ్‌సైట్లు, ఫిషింగ్ లింకులు, ఓటీపీ మోసాలు, క్యూఆర్ కోడ్ స్కామ్‌లు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లు, సోషల్ మీడియా మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో వినియోగదారులకు ఉన్న చట్టబద్ధమైన హక్కులు, ఫిర్యాదు చేసే విధానం, నష్టపోయినప్పుడు అందుబాటులో ఉన్న న్యాయపరమైన రక్షణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు కమిషన్ దేశవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులను కాపాడటమే కాకుండా బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగ సంస్కృతిని పెంపొందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ నేషనల్ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి వినియోగదారునికి డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే ప్రమాదాలు, వాటిని నివారించే మార్గాలు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించడమే ఈ పుస్తకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వారు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ పుస్తకం ఒక సమగ్ర మార్గదర్శిగా ఉపయోగపడుతుందన్నారు. పుస్తకంలో డిజిటల్ వినియోగదారుల హక్కులు, సురక్షితమైన డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ మోసాల నివారణ, ఈ-కామర్స్ లావాదేవీల్లో పాటించాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదుల నమోదు విధానం, వినియోగదారుల పరిరక్షణ చట్టం--2019లోని ముఖ్యమైన నిబంధనలు, సైబర్ నేరాల బారిన పడినప్పుడు అనుసరించాల్సిన చర్యలు వంటి అనేక కీలక అంశాలను సులభమైన భాషలో పొందుపరిచినట్లు నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై కూడా కమిషన్ ప్రత్యేక సందేశాన్ని అందించింది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ హిత జీవన విధానాన్ని అలవర్చుకోవడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణిలకు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. సత్యశారదతో ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్, సౌత్ ఇండియా చైర్మన్ డా. నరేష్, నేషనల్ అబ్జర్వర్ డా. మేరుగు రాధాకృష్ణ గౌడ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టడం, డిజిటల్ మోసాల నివారణపై ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించడం, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, బాధ్యతాయుతమైన వినియోగ సంస్కృతిని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తరించడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ పూర్తి సహకారం అందిస్తుందని కమిషన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేస్తేనే డిజిటల్ మోసాలను సమర్థవంతంగా అరికట్టడంతో పాటు వినియోగదారుల హక్కులను సంపూర్ణంగా పరిరక్షించగలమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ది నేషనల్ కన్స్యూమర్ కమిషన్ సౌత్ ఇండియా చైర్మన్ డా. నరేష్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ కిష్టయ్య, వివిధ శాఖల అధికారులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, విద్యావేత్తలు, వినియోగదారుల హక్కుల కార్యకర్తలు, జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణను విజయవంతం చేయాలి

**ప్రతి ఇంటికీ వెళ్లి గణన నిర్వహించాలి**
**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

**వరంగల్, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**






రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24, 37, 41 డివిజన్లలో జరుగుతున్న ఓటరు జాబితా సవరణ పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) చేపడుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటర్ల వివరాల సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఇంటికి వెళ్లి గణన నిర్వహించాలని సూచించారు. శాశ్వతంగా నివాసం మారినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం ధృవీకరించి, బీఎల్ఓ యాప్ ద్వారా పరిశీలించి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గణన పత్రాలను స్వయంగా ఓటర్లకు అందజేసి పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించిన కొండా మురళి, ఓటర్లు తమ వివరాలను ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ శాఖ అధికారులతో చర్చించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ గృహాలు అందేలా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని అధికారులకు సూచించారు.

# మాదిగ అమరుల ఆశయ సాధనే వారికి నిజమైన నివాళి

**జూలై 7న 'హలో మాదిగ.. ఛలో ఈదుమూడి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
**టీఎంజేఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ పిలుపు**



**హనుమకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధనతో పాటు మాదిగల హక్కులు, సంక్షేమం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల ఆశయ సాధనే వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ అన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జూలై 7న నిర్వహించే మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చేపట్టనున్న "హలో మాదిగ.. ఛలో ఈదుమూడి" కార్యక్రమానికి మాదిగ సోదరులు, సోదరీమణులు, యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మాదిగ సమాజ అభ్యున్నతి కోసం, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అనేక మంది తమ జీవితాలను ఉద్యమానికి అంకితం చేశారని, వారి త్యాగాలను ఎన్నటికీ మరువరాదని అన్నారు. అమరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి ఆశయాల సాధనకు ప్రతి మాదిగ బిడ్డ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాదిగ అమరుల సంస్మరణ దినాన్ని ఐక్యతకు, ఉద్యమ స్ఫూర్తికి ప్రతీకగా నిర్వహించి, జూలై 7న జరిగే "ఛలో ఈదుమూడి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెండ్యాల సుమన్ పిలుపునిచ్చారు.

# పాత్‌ఫైండర్ హై స్కూల్లో ఘనంగా రెయిన్ డే సెలబ్రేషన్స్

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలులోని పాత్‌ఫైండర్ హై స్కూల్లో విద్యార్థుల కోసం "రెయిన్ డే సెలబ్రేషన్స్"ను ఘనంగా నిర్వహించారు. వర్షాకాలం అందాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రంగురంగుల గొడుగులు, రెయిన్‌కోట్లు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. వర్షాకాలానికి సంబంధించిన పాటలు, నృత్యాలు, ఆటలు, కవితలు, కళాత్మక ప్రదర్శనలతో కార్యక్రమం సందడిగా సాగింది. విద్యార్థుల ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా. ఎల్.ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు, ప్రకృతిపట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం.డి. సుభానుద్దీన్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడే వినూత్న కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రెయిన్ డే సెలబ్రేషన్స్‌ను విజయవంతం చేశారు. ఈ వేడుకలు విద్యార్థులకు ఆనందాన్ని పంచడమే కాకుండా ప్రకృతితో అనుబంధాన్ని మరింత బలపరిచాయి.



## ఐనవోలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నకరకంటి మోహన్ గౌడ్

**నకరకంటి మోహన్ గౌడ్ కు శుభాకాంక్షల వెల్లువ**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ హనుమకొండ డిసిసికి కొత్త నియామకాలు చేపట్టింది. ఈ మేరకు హన్మకొండ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం లో పలు మండలాలు, పలు డివిజన్ అధ్యక్షులుగా కొత్త కమిటీ నియమిస్తూ.. రాష్ట్ర కాంగ్రెస్ టి-పిసిసి ఉత్తర్వులు జారీ చేసింది. ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ నియామకం కావడంతో జిల్లా వ్యాప్తంగా అభినందన వెల్లువలు కొనసాగుతోంది. పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున మోహన్ గౌడ్ ను కలిసి సన్మానిస్తూ.. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఐనవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ ఉన్నత నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియమాకానికి సహకరించిన టీ-పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కమిటీకి పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల ఐక్యత కోసం శ్రమిస్తానని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తానని నకరకంటి మోహన్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## టీజీ సీపీజీఈటీ-2026 పరీక్షల షెడ్యూల్ విడుదల

**జూలై 8 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశ పరీక్షలు -- కన్వీనర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్**

**హైద్రాబాద్, 4 జూలై 2026(జై భీమ్ న్యూస్)**





TELANGANA COMMON POST-GRADUATE ENTRANCE TESTS (TG CPGET) – 2026

EXAMINATION SCHEDULE

| S.NO. | DATE | 09:30 AM to11:00 AM | 01:00 PM to 02:30 PM | 04:30 PM to 06:00 PM |
|---|---|---|---|---|
| 01 | 08-07-2026 | 41 - M.A. Psychology<br>73 - M.Sc. Biotechnology | 11 - M.A. AIHCA<br>68 - M.Sc. Mathematics | 43 - M.A. Sociology |
| 02 | 09-07-2026 | 31 - M.A. Economics | 19 - M.A. Telugu | 76 - M.Sc. Psychology<br>78 - M.Sc. Data Science |
| 03 | 10-07-2026 | 34 - M.A. Journalism & Mass Communication | 57 - M.P.Ed. | 39 - Master of Tourism Management (MTM)<br>66 - M.Sc. Geo-Informatics |
| 04 | 11-07-2026 | 40 - M.A. Political Science | 35 - M.Lib.I.Sc. (2 Years) / B.Lib.I.Sc. (1 Year) | 65 - M.Sc. Geography |
| 05 | 12-07-2026 | 42 - M.A. Public Administration<br>71 - M.Sc. Zoology | 14 - M.A. Hindi<br>18 - M.A. Sanskrit<br>20 - M.A. Urdu | 23 - M.A. Philosophy<br>67 - M.Sc. Geology |
| 06 | 13-07-2026 | 13 - M.A. English | 69 - M.Sc. Physics | 75 - M.Sc. Food Science and Technology<br>22 - M.A. Linguistics<br>56 - M.Ed. |
| 07 | 14-07-2026 | 33 - M.A. History<br>62 - M.Sc. Chemistry | 63 - M.Sc. Computer Science<br>72 - M.Sc. BCESFSFTG&M | 37 - Master of Social Work (MSW) |
| 08 | 15-07-2026 | 51- M.Com<br>61 - M.Sc. Botany | 70 - M.Sc. Statistics<br>74 - M.Sc. Nutrition & Dietetics | 21 - M.A Islamic Studies<br>38 - Master of Human Resource Mgt. (MHRM) |

**Note:** If required, the schedule of the following subjects will be issued separately. Arabic, Marathi, Persian, TheatreArts, Electronics & Sericulture.

Sd/-
Convener,
TG CPGET – 2026

తెలంగాణ రాష్ట్రంలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (ర+ జూ+జు)-2026 పరీక్షల షెడ్యూల్‌ను కన్వీనర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ విడుదల చేశారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జూలై 8 నుంచి జూలై 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రతి రోజు మూడు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9:30 నుంచి 11:00 గంటల వరకు, మధ్యాహ్నం 1:00 నుంచి 2:30 గంటల వరకు, సాయంత్రం 4:30 నుంచి 6:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మొత్తం ఎనిమిది రోజుల పాటు వివిధ ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలైబ్ఐఎస్‌సీ, ఎంపీఈడ్, ఎంఎడ్ తదితర పీజీ కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరగనున్నాయి. అలాగే అరబిక్, మరాఠీ, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎలక్ట్రానిక్స్, సెరికల్చర్ వంటి సబ్జెక్టుల పరీక్షల షెడ్యూల్‌ను అవసరమైతే ప్రత్యేకంగా విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా టీజీ సీపీజీఈటీ-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ మాట్లాడుతూ, అభ్యర్థులు తమ పరీక్ష తేదీ, సమయాన్ని ముందుగానే పరిశీలించుకుని, హాల్‌టికెట్‌తో పాటు అవసరమైన ధ్రువపత్రాలు తీసుకుని నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన తాజా సమాచారం కోసం అధికారిక ప్రకటనలను ఎప్పటికప్పుడు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఒక ఫోన్ కాల్‌తో ఇద్దరు విద్యార్థుల భవిష్యత్తు కాపాడిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**స్పాట్ అడ్మిషన్లలో ఒరిజినల్ టీసీ సమస్యకు వెంటనే పరిష్కారం - విద్యార్థుల్లో ఆనందం**

**హనుమకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ అండగా నిలుస్తున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. స్పాట్ అడ్మిషన్లలో ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ లేక అడ్మిషన్ కోల్పోయే పరిస్థితిలో ఉన్న ఇద్దరు విద్యార్థులకు వెంటనే స్పందించి వారి విద్యాసంవత్సరం వృథా కాకుండా చర్యలు తీసుకున్నారు. వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహించిన స్పాట్ కౌన్సిలింగ్ సందర్భంగా రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో చదివిన మంచిర్యాల జిల్లాకు చెందిన డి. ఆశిత్‌తో పాటు మరో విద్యార్థి ఒరిజినల్ టీసీ అందుబాటులో లేక అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో కళాశాల యాజమాన్యం అడ్మిషన్ కల్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. విషయాన్ని తెలుసుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య వెంటనే స్పందించి కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. ఒరిజినల్ టీసీ సమర్పించేందుకు తగిన గడువు ఇవ్వాలని, చిన్నపాటి సాంకేతిక కారణాలతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా స్పాట్ అడ్మిషన్‌లో అవకాశం కల్పించాలని కోరారు. ఎంపీ విజ్ఞప్తికి అధికారులు సానుకూలంగా స్పందించి, టీసీ సమర్పణకు గడువు ఇస్తూ విద్యార్థులకు తాత్కాలికంగా అడ్మిషన్ కల్పించేలా చర్యలు చేపట్టారు. దీంతో అడ్మిషన్ కోల్పోయే పరిస్థితి నుంచి విద్యార్థులు బయటపడి ఊరట పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు. "సమయానికి స్పందించి ఒక ఫోన్ కాల్‌తో మా విద్యను, మా భవిష్యత్తును కాపాడారు" అంటూ హర్షం వ్యక్తం చేశారు. విద్య, యువత సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి విద్యార్థి భవిష్యత్తే తన బాధ్యతగా భావిస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మరోసారి తన ప్రజాప్రతినిధి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశంసలు అందుకుంటున్నారు.

## హసన్‌పర్తి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డా. ఏ. శ్రీకృష్ణారావు బాధ్యతల స్వీకరణ

**ఇంచార్జ్ డీఎంహెచ్‌ఓ డా. మదన్ మోహన్ రావుకు, నూతన డిప్యూటీ సివిల్ సర్జన్‌కు శుభాకాంక్షలు తెలిపిన వైద్య సిబ్బంది**

**హన్మకొండ, 4 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్‌గా డాక్టర్ ఏ. శ్రీకృష్ణారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సివిల్ సర్జన్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ మహేందర్ ఇటీవల పదవీ విరమణ చేయడంతో, ఖాళీ అయిన ఆ స్థానానికి రాష్ట్ర ఆరోగ్య సంచాలకుల కార్యాలయం డాక్టర్ శ్రీకృష్ణారావును నియమించింది. నూతన బాధ్యతలు చేపట్టిన డాక్టర్ శ్రీకృష్ణారావుతో పాటు, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ డి. మదన్ మోహన్ రావును వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రుబీనా, డాక్టర్ శ్రీనివాస్‌తో పాటు వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్ మదన్ మోహన్ రావు, డాక్టర్ ఏ. శ్రీకృష్ణారావు తెలిపారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని వారు పేర్కొన్నారు.




## చెక్ బౌన్స్ కేసులకు శాశ్వత పరిష్కారం.. జూలై 18న ప్రత్యేక లోక్ అదాలత్

**రాజీ మార్గంలో వేగవంతమైన న్యాయం.. కోర్టు ఫీజు లేకుండానే కేసుల పరిష్కారం నేడు మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించనున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి**






OFFICE OF THE DISTRICT LEGAL SERVICES AUTHOIRITY
(District Court Buildings) :: AT :: WARANGAL.

Dis.No. 741/DLSA/WGL/2026 Dated:25-06-2026

SUB:- Press Meet with all the Print and Electronic Media of Warangal on 04-07-2026 at 09.30 A.M. at Conference Hall, 10 Courts Building, District Court, Warangal at Hanumakonda to discuss about Special Lok Adalat for the disposal of cases registered under Negotiable Instruments Act proposed to be held on 18-07-2026 - Regarding.

REF:- ROC.No. 1726/TSLSA/2026, dt: 08-04-2026 of Hon'ble Telangana State Legal Services Authority, Hyderabad.

-o0o-

It is to inform that, as per the instructions of Hon'ble Telangana State Legal Services Authority, Hyderabad vide reference cited above, the District Legal Services Authority, Warangal conducting meeting with regard to Special Lok Adalat for disposal of cases registered under the Negotiable Instruments Act to be held on 18-07-2026.

Therefore, The you the District Public Relations Officer are hereby required to attend and communicate among all the press, print and media personal to attend the meeting on 04-07-2026 at 09.30 A.M. at Conference Hall, 10 Courts Building, District Court, Warangal at Hanumakonda to discuss about the disposal of large number of cases registered under Negotiable Instruments Act in the Special Lok Adalat.

FAC: Secretary,
District Legal Services Authority,
Warangal.

Copy to:-
The District Public Relations Officer
All Legal Contributors

**హన్మకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

న్యాయస్థానాల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ (చెక్ బౌన్స్) కేసులను వేగవంతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కీలక చర్యలు చేపట్టింది. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల మార్గదర్శకాల మేరకు జూలై 18 (శనివారం) ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రకటించింది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా పరస్పర రాజీ ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకునే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో సమయం, ధనం ఆదా కావడంతో పాటు కేసులకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం (జూలై 4) ఉదయం 10:30 గంటలకు హనుమకొండలోని 10 కోర్టు భవనం కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శితో పాటు ఇతర న్యాయమూర్తులు పాల్గొని ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ, రాజీ ప్రక్రియ, కక్షిదారులకు కలిగే ప్రయోజనాలు, కేసుల పరిష్కార విధానంపై పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ న్యాయ సేవల సమాచారాన్ని విస్తృతంగా చేరవేయడంలో మీడియా ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ విజ్ఞప్తి చేసింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా పూర్తి చేయాలి: అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్లు

**వరంగల్, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో, నిష్పాక్షికంగా, సమర్థవంతంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్లు, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పూల మొక్కను అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలు తీరును సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పురోగతి, ఇంటింటి సర్వే, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పనులు, నమోదైన వివరాలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డా. వాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతి మార్గదర్శకాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి ఓటరు జాబితాలో స్థానం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే అనర్హుల పేర్ల తొలగింపు, అభ్యంతరాల స్వీకరణ, విచారణ, పరిష్కార ప్రక్రియలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, పొరపాట్లు లేదా వివక్షకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, ప్రతి దశలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం పాటించాలని ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, వరంగల్ ఆర్డీవో సుమతో పాటు ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# పోలీస్ నియామకాలపై కెయూలో నిరసన

**సీఎం దిష్టిబొమ్మ దహనం చేసిన ఏబీఎస్ఎఫ్ నాయకులు**
**20 వేల పోలీసు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్**
**ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తోందని ఏబీఎస్ఎఫ్ ఆరోపణ**

**కేయూ క్యాంపస్, 4 జూలై 2026న(జై భీమ్ న్యూస్)**

పోలీసు శాఖలో కేవలం ఐదు వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేస్తామనే ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం గ్రంథాలయం వద్ద అంబేద్కర్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏబీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, పోలీసు ఉద్యోగార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 19 వేల పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ కేవలం ఐదు వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల వేలాది మంది పోలీసు ఉద్యోగార్థులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే కనీసం 20 వేల పోలీసు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఉద్యోగాల భర్తీకి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు నిరుద్యోగుల ఆశలను వమ్ము చేస్తోందని ఆయన విమర్శించారు. గ్రంథాలయాలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో అప్పులు చేసి ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని అన్నారు. పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, సబ్ఇన్స్పెక్టర్ పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని ఆయన కోరారు. దీంతో గతంలో అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో 20 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న పోలీసు అభ్యర్థులపై కేసులు నమోదు చేయడాన్ని ఏబీఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తోందని మంద నరేష్ తెలిపారు. నిరుద్యోగుల ఆందోళనలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 20 వేల పోలీసు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని కాంగ్రెస్ మంత్రులు, ప్రజాప్రతినిధుల నివాసాల ముట్టడికి కూడా వెనుకాడబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు భరత్, రణధీర్, వేణు, సూర్య, పవన్, శ్రీనివాస్, ప్రణయ్, కార్తీక్, సాయి కిరణ్, వెంకటేష్, భిక్షపతి, నవ్య, ప్రసన్న, కళ్యాణి, భాగ్య, హిమబిందు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పోలీసు ఉద్యోగార్థులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయాలే నేటి యువతకు స్ఫూర్తి

**కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడికి ఘన నివాళి**
**రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం**





**కె యు క్యాంపస్ , 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం బీసీ సెల్ ఆధ్వర్యంలో శనివారం పరిపాలన భవనంలో ఘనంగా నివాళులర్పించారు. బీసీ సెల్ డైరెక్టర్ డా. బి. సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ ప్రజల్లో స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడే స్ఫూర్తిని నింపిందని అన్నారు. ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకమని, నేటి యువత వాటిని ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం, సమానత్వ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన పోరాట పటిమ, త్యాగాలను స్మరించుకుంటూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు నాలెడ్జ్ సెంటర్ డైరెక్టర్, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నేదునూరి సునీల్



**హన్మకొండ, 04 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కుడా ఛైర్మన్, జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాం రెడ్డిని 65వ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 65వ డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నేదునూరి సునీల్ మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు డివిజన్ నాయకులు సమిష్టిగా పనిచేస్తారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ, పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని, 65వ డివిజన్ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, వాటిని సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కుడా ఛైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో 65వ డివిజన్‌కు చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుడా ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ఇంటర్ ప్రథమ సంవత్సరం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

**జూలై 6న హనుమకొండ జిల్లా కేంద్రంలో స్పాట్ కౌన్సెలింగ్ -- మిగిలిన సీట్ల భర్తీకి ఏర్పాట్లు**




**హన్మకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం (ఎంపీసీ, బైపీసీ) కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 6న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా డీసీఓ పి. సుధాకృష్ణ తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ స్పాట్ కౌన్సెలింగ్ హనుమకొండ జిల్లా మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల (వర్ధన్నపేట క్యాంపస్)లో బాలురకు, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల, మడికొండలో బాలికలకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2026 మార్చిలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ కౌన్సెలింగ్‌కు అర్హులని తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు పదో తరగతి మార్కుల మెమో, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వాటి జిరాక్స్ ప్రతులతో పాటు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. హనుమకొండ జిల్లా పరిధిలోని మొత్తం తొమ్మిది గురుకుల జూనియర్ కళాశాలల్లోని ఖాళీ సీట్లను ఈ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వర్ధన్నపేట (బాలుర), పర్కాల (బాలుర), మడికొండ (బాలికలు), ఎల్కతుర్తి, హసన్‌పర్తి, వరంగల్ వెస్ట్, పర్కాల, ఆత్మకూరు, ధర్మసాగర్ బాలికల గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు పొందదలచిన అభ్యర్థులందరూ మడికొండలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్ కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. కౌన్సెలింగ్ కోసం దరఖాస్తులను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 1:45 గంటలకు మెరిట్ జాబితాను ప్రకటించగా, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. పదో తరగతి ఎస్సెస్సీ మార్కుల మెరిట్ ఆధారంగా విద్యార్థులకు సీట్లను కేటాయిస్తామని జిల్లా డీసీఓ పి. సుధాకృష్ణ తెలిపారు.

# రేవంత్ రెడ్డికి బండి శుభాకాంక్షలు

**హైదరాబాద్,జూలై4(జై భీమ్ న్యూస్):**

ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడా కష్టపడి పైకొచ్చినవారే అని అన్నారు. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. సర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఉందన్నారు. మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. అధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

# రిజిస్ట్రార్ ఆదేశాలు అమలు చేయని హాస్టల్ డైరెక్టర్..?

## కాకతీయ యూనివర్సిటీలో ఐదేళ్ల న్యాయ విద్యార్థుల నిరాహార దీక్ష కొనసాగింపు

## వర్షంలోనూ వెనక్కి తగ్గని విద్యార్థులు

**హన్మకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో ఐదేళ్ల న్యాయ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలంటూ విద్యార్థులు చేపట్టిన నిరాహార దీక్ష శనివారం కూడా కొనసాగింది. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ విద్యార్థులు తమ దీక్షను విరమించకుండా కొనసాగించడం విశేషం. విద్యార్థుల కథనం ప్రకారం, గత కొన్నేళ్లుగా ఐదేళ్ల న్యాయ కోర్సు విద్యార్థులకు పూర్తి స్థాయిలో హాస్టల్ వసతి కల్పించాలని యూనివర్సిటీ అధికారులను పలుమార్లు కోరినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో గత ఏడాది సెప్టెంబర్‌లో విద్యార్థులు ఏకమై పరిపాలనా భవనం ఎదుట ధర్నా నిర్వహించగా, అనంతరం యూనివర్సిటీ అధికారులు రెండు దఫాలుగా చర్చలు జరిపారని పేర్కొన్నారు. ఈ చర్చల అనంతరం జూలైవాడలోని లా హాస్టల్ పరిస్థితులపై ప్రత్యేక కమిటీని నియమించగా, ఆ కమిటీ 2026 జనవరి 2న వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌కు నివేదిక సమర్పించింది. కమిటీ తన నివేదికలో ఐదేళ్ల న్యాయ విద్యార్థులకు రెండు గదులు కేటాయించాలని సిఫారసు చేసినట్లు విద్యార్థులు తెలిపారు. కమిటీ సిఫారసుల ఆధారంగా రిజిస్ట్రార్ కూడా ఐదేళ్ల న్యాయ విద్యార్థులకు లా హాస్టల్‌లో రెండు గదులు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ఆ ఉత్తర్వులు ఇప్పటికీ అమలు కాలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ డైరెక్టర్ నిర్లక్ష్యం, పరిపాలనా వైఫల్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు విమర్శించారు. ఇదిలా ఉండగా, దాదాపు రెండు నెలల తర్వాత జూన్ 29న హాస్టల్ డైరెక్టర్ కేవలం ఐదు రోజుల గడువుతో గదులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని, జూలై 3తో ఆ గడువు కూడా ముగిసిందని విద్యార్థులు తెలిపారు. అయితే రిజిస్ట్రార్ ఆదేశాలు పూర్తిగా అమలు చేయకుండానే ఈ నోటీసులు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరాహార దీక్ష చేపట్టామని, అధికారులు వెంటనే స్పందించి రిజిస్ట్రార్ ఉత్తర్వులను అమలు చేసి ఐదేళ్ల న్యాయ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.



# ఎం.ఎడ్., బి.ఎడ్. విద్యార్థుల టీచింగ్ ప్రాక్టీస్‌ను పరిశీలించిన హెడ్ ఌ ప్రిన్సిపాల్ డా. నల్లాని శ్రీనివాస్

**విద్యార్థి కేంద్రిత బోధన, వృత్తి నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచన**

**వరంగల్, జూలై 4 (జై భీమ్ న్యూస్)**

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెడ్ ఌ ప్రిన్సిపాల్ డా. నల్లాని శ్రీనివాస్ ఎం.ఎడ్., బి.ఎడ్. రెండవ సెమిస్టర్ విద్యార్థులు వివిధ పాఠశాలల్లో నిర్వహిస్తున్న టీచింగ్ ప్రాక్టీస్, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను సందర్శించి పరిశీలించారు. ప్రాక్టీసింగ్ హై స్కూల్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, మర్కాజీ హై స్కూల్‌తో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న బోధనా కార్యక్రమాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా డా. నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎం.ఎడ్. రెండవ సెమిస్టర్ విద్యార్థుల టీచింగ్ ఇంటర్న్‌షిప్--× కార్యక్రమం జూన్ 19 నుంచి జూలై 7 వరకు, బి.ఎడ్. రెండవ సెమిస్టర్ విద్యార్థుల టీచింగ్ ప్రాక్టీస్ (ఇంటర్న్‌షిప్--××) కార్యక్రమం జూన్ 15 నుంచి జూలై 8 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎం.ఎడ్. విద్యార్థులు నిర్వహిస్తున్న టీచింగ్ అబ్జర్వేషన్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనా విధానాలు,





బోధనా వ్యూహాలు, తరగతి గది నిర్వహణ, విద్యార్థులతో పరస్పర చర్య, వినూత్న బోధనా పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఈ అనుభవం భవిష్యత్తులో సమర్థవంతమైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యా పరిశోధకులుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. బి.ఎడ్. విద్యార్థులు నిర్వహిస్తున్న టీచింగ్ ప్రాక్టీస్ (ఇంటర్న్‌షిప్--××) ద్వారా పాఠ్య ప్రణాళిక రూపొందించడం, సమర్థవంతమైన బోధనా నైపుణ్యాలు అలవర్చుకోవడం, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేయడం, బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వంటి అంశాల్లో విలువైన ప్రాయోగిక అనుభవాన్ని పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు కేవలం సిలబస్ బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థి కేంద్రిత బోధన, సృజనాత్మక ఆలోచన, విలువల ఆధారిత విద్య, సమగ్ర వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి తరగతిని ఒక అభ్యాస ప్రయోగశాలగా భావించి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతతో బోధనా విధులను నిర్వహించాలని ప్రోత్సహించారు. భవిష్యత్ ఉపాధ్యాయుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో టీచింగ్ ప్రాక్టీస్, టీచింగ్ అబ్జర్వేషన్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, నాణ్యమైన విద్యా వ్యవస్థ నిర్మాణానికి ఇవి బలమైన పునాదిగా నిలుస్తాయని డా. నల్లాని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ హనుమకొండ

**జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా అనిల్ కాందారి నియామకం**

**వినియోగదారుల హక్కుల పరిరక్షణకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తానన్న అనిల్ కాందారి**

**హైద్రాబాద్, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం, వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్న ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ (టి.ఎన్.సి.ఆర్.సి) హనుమకొండ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా ప్రముఖ జర్నలిస్టు అనిల్ కాందారిని నియమించింది. ఈ మేరకు కమిషన్ అధికారిక గుర్తింపు కార్డును జారీ చేసింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు చట్టపరమైన సహాయ సహకారాలు అందిస్తున్న కమిషన్ జిల్లాల వారీగా తన సేవలను మరింత విస్తరించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ నియామకం జరిగింది. హనుమకొండ జిల్లాలో వినియోగదారుల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడం, బాధితులకు సరైన మార్గనిర్దేశం చేయడం, వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించడం, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేయడం వంటి కీలక బాధ్యతలను అనిల్ కాందారి నిర్వహించనున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో నకిలీ ఉత్పత్తులు, నాసిరకం వస్తువుల విక్రయాలు, ఆన్‌లైన్ మోసాలు, అధిక ధరల వసూళ్లు, సేవల్లో నిర్లక్ష్యం, తప్పుదారి పట్టించే ప్రకటనలు వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి వినియోగదారుడు తన చట్టబద్ధమైన హక్కులను తెలుసుకుని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కమిషన్ పేర్కొంది. ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయడం, వినియోగదారుల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడం, ఫిర్యాదుల పరిష్కారానికి సమన్వయం చేయడం జిల్లా మీడియా కోఆర్డినేటర్ ప్రధాన బాధ్యతలుగా ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా అనిల్ కాందారి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ నేషనల్ చైర్మన్ డా. సాయి రమేష్ గౌడ్, సౌత్ ఇండియా చైర్మన్ డా. నరేష్, నేషనల్ అబ్జర్వర్ డా. మెరుగు రాధాకృష్ణ గౌడ్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమిషన్ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేస్తూ హనుమకొండ జిల్లాలో వినియోగదారుల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి వినియోగదారుడు ఏ వస్తువు లేదా సేవను కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, నాసిరకం వస్తువులు, సేవల్లో లోపాలు, అధిక ధరల వసూళ్లు, ఆన్‌లైన్ మోసాలు లేదా వినియోగదారుల హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన సంఘటనలు ఎదురైతే భయపడకుండా సంబంధిత అధికారులను లేదా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. అదేవిధంగా హనుమకొండ జిల్లాలో వినియోగదారుల హక్కులపై ప్రత్యేక అవగాహన సదస్సులు, మీడియా సమావేశాలు, విద్యాసంస్థల్లో చైతన్య కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన శిబిరాలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించి వినియోగదారుల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వినియోగదారుడు తన హక్కులను తెలుసుకుని ధైర్యంగా వినియోగించుకున్నప్పుడే నాణ్యమైన సేవలు, పారదర్శకమైన వ్యాపార వ్యవస్థ, బాధ్యతాయుతమైన మార్కెట్ వాతావరణం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అనిల్ కాందారి నియామకాన్ని పలువురు జర్నలిస్టులు, సామాజిక సేవకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఆయన తన జర్నలిజం అనుభవాన్ని వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం సమర్థవంతంగా వినియోగించి, హనుమకొండ జిల్లాలో వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ద్వారా జిల్లాలో వినియోగదారుల హక్కులపై మరింత అవగాహన పెరిగి, బాధితులకు సత్వర న్యాయం అందే దిశగా కమిషన్ సేవలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# టీచింగ్ ప్రాక్టీస్ పరిశీలించిన డా. నల్లాని శ్రీనివాస్



**హన్మకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భవిష్యత్ ఉపాధ్యాయుల్లో బోధనా నైపుణ్యాలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఎం.ఎడ్., బి.ఎడ్. టీచింగ్ ప్రాక్టీస్ కార్యక్రమాలను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెడ్ ఌ ప్రిన్సిపాల్ డా. నల్లాని శ్రీనివాస్ శనివారం వివిధ పాఠశాలల్లో పరిశీలించారు. ప్రాక్టీసింగ్ హై స్కూల్, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, మర్కాజీ హై స్కూల్‌తో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను సందర్శించిన ఆయన, విద్యార్థులు నిర్వహిస్తున్న బోధనా తరగతులను నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎం.ఎడ్. రెండవ సెమిస్టర్ విద్యార్థుల టీచింగ్ ఇంటర్న్‌షిప్--× కార్యక్రమం జూన్ 19 నుంచి జూలై 7 వరకు, బి.ఎడ్. రెండవ సెమిస్టర్ విద్యార్థుల టీచింగ్ ప్రాక్టీస్ (ఇంటర్న్‌షిప్--××) కార్యక్రమం జూన్ 15 నుంచి జూలై 8 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎం.ఎడ్. విద్యార్థులు టీచింగ్ అబ్జర్వేషన్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనా విధానాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ బోధనా వ్యూహాలు, తరగతి గది నిర్వహణ, విద్యార్థులతో పరస్పర చర్య, వినూత్న బోధనా పద్ధతులపై అవగాహన పెంపొందించుకుంటున్నారని చెప్పారు. ఈ అనుభవం భవిష్యత్తులో సమర్థవంతమైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యా పరిశోధకులుగా ఎదగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. బి.ఎడ్. విద్యార్థులు టీచింగ్ ప్రాక్టీస్ ద్వారా పాఠ్య ప్రణాళిక రూపొందించడం, సమర్థవంతమైన బోధనా పద్ధతులను అమలు చేయడం, తరగతి గది నిర్వహణ, విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేయడం, బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వంటి అంశాల్లో విలువైన ప్రాయోగిక అనుభవాన్ని పొందుతున్నారని వివరించారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థి కేంద్రిత బోధన, సృజనాత్మక ఆలోచన, విలువల ఆధారిత విద్య, సమగ్ర వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని డా. నల్లాని శ్రీనివాస్ సూచించారు. ప్రతి తరగతిని ఒక అభ్యాస ప్రయోగశాలగా భావించి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతతో బోధనా విధులను నిర్వహించాలని పిలుపునిచ్చారు. టీచింగ్ ప్రాక్టీస్, టీచింగ్ అబ్జర్వేషన్ కార్యక్రమాలు భవిష్యత్ ఉపాధ్యాయుల్లో వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, నాణ్యమైన విద్యా వ్యవస్థ నిర్మాణానికి ఇవి బలమైన పునాది అవుతాయని ఆయన పేర్కొన్నారు.

# టీబీ నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం కీలకం

**టీబీ, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**





**హన్మకొండ, 4 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

దేశాన్ని క్షయవ్యాధి (టీబీ) రహిత భారతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "టీబీ ముక్త భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న టీబీ, అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) స్క్రీనింగ్ శిబిరాలను ప్రజలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపునిచ్చారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. శనివారం హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భీమారం పాత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన టీబీ--ఎన్‌సీడీ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, వైద్య పరీక్షల నిర్వహణ, నమోదుల ప్రక్రియ, మొబైల్ డిజిటల్ ఎక్స్‌రే సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్‌కు వివరించారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల కోసం ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 60 సంవత్సరాలు పైబడిన వారు, మధుమేహ రోగులు, గతంలో టీబీ బారినపడిన వారు, వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపంతో బాధపడుతున్న వారు, ధూమపానం చేసే వారు, రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో బాధపడుతున్న వారికి మొబైల్ డిజిటల్ ఎక్స్‌రే ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స ప్రారంభిస్తే పూర్తిగా నయం చేసుకోవచ్చని, సరైన పోషకాహారం తీసుకోవడం కూడా చికిత్సలో కీలకమని వైద్య అధికారులు వివరించారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నిక్షయ్ పోర్టల్, ఎన్‌సీడీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదుల ప్రక్రియను పరిశీలించి, టీబీ చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు అత్యాధునిక వైద్య చికిత్సను కూడా పూర్తిగా ఉచితంగా అందిస్తోందని తెలిపారు. టీబీ చికిత్స పొందుతున్న రోగులకు నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతి నెల రూ. 1,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు వెల్లడించారు. రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఎలాంటి అపోహలకు లోనుకాకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. టీబీ నిర్మూలనలో ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, హసన్‌పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ మానస, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, టీబీ యూనిట్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలు మండల కన్వీనర్ తంపుల మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గడ్డం రఘువంశి గౌడ్, సర్పంచులు ఎస్కే ఉస్మాన్ అలీ, కంచర్ల అశోక్ రావు, గుండెటి ఏలియా,మాజీ సర్పంచ్ కావేటి స్వామి, దుప్పెలి స్వామి, అడ్డగూడి సతీష్, పట్టపురం ఎల్లగౌడ్, మారుపట్ల దేవదాస్,నరేష్, కట్కూరి రాజు, బరిగాల ఏలీయా, గద్దల ప్రభాకర్, కావటి రాజు, పిడుగు రవీందర్, తాళ్లపెల్లి రాజు, కాటబోయిన చందు, బజ్జెల్ తదితరులు పాల్గొన్నారు



## రాజమౌళికి అరుదైన గౌరవం

**వాల్ ఆఫ్ ఫిల్మ్ మేకర్స్'లో చోటు**




తెలుగు సినిమా గ్లోబల్ స్థాయికి వెళ్ళిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి ఫ్రాన్స్ లో మరొక అరుదైన గౌరవం దక్కింది. ఫ్రాన్స్ లోని లూమియర్ ఇన్స్టిట్యూట్, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిని ప్రత్యేకంగా సత్కరించింది. అక్కడి 'వాల్ ఆఫ్ ఫిల్మ్ మేకర్స్' పై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుల పేర్లు ఉన్నాయి. ఇప్పుడు రాజమౌళి పేరు కూడా ఆ జాబితాలో చేరింది. ఈ ప్రోగ్రామ్ లో రాజమౌళి తెరకెక్కించిన 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' సినిమాలను ప్రదర్శించారు. 2012 లో విడుదలైన 'ఈగ', చిన్న కాన్సెప్ట్ ను కొత్తగా చూపించిన సినిమాగా గుర్తింపు పొందింది. ఇక 'ఆర్ఆర్ఆర్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై పలు అంతర్జాతీయ అవార్డులు అందుకోవడంతో పాటు, భారతీయ సినిమాపై విదేశీ ప్రేక్షకుల దృష్టిని మరింత ఆకర్షించింది. ఇటీవలే పారిస్ లోని 'సినీమాథెక్ ఫ్రాంకైస్' థియేటర్ లో రాజమౌళి పేరుతో శాశ్వత సీటును కేటాయించగా, ఇప్పుడు లూమియర్ ఇన్స్టిట్యూట్ జక్కన్న చిత్రాలతో ప్రత్యేక రెట్రోస్పెక్టివ్ ను నిర్వహిస్తుంది. 'బాహుబలి', 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' లాంటి చిత్రాలను ప్రదర్శిస్తూ, భారతీయ సినిమాలపై అంతర్జాతీయ ప్రేక్షకుల్లో ఆసక్తి ఎలా పెరుగుతోందో ఈ కార్యక్రమం మరోసారి చూపిస్తుంది.

## శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

**నగర శివారులో జెట్ స్పీడ్‌తో చిత్రీకరణ**




రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జెట్ స్పీడ్‌లో సాగుతుండగా.. చిత్ర బృందం ఎలాంటి విరామం లేకుండా వరుస షెడ్యూళ్లతో దూసుకెళుతోంది. స్పిరిట్ షూటింగ్‌లో ఇప్పటికే దాదాపు 70 శాతం పూర్తయినట్లు, కేవలం 30 శాతం చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ప్రభాస్ కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయిస్తూ.. ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని డూప్ లేకుండా స్వయంగా చేస్తున్నారని సమాచారం. యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రభాస్ అంకితభావం చిత్ర యూనిట్‌ను కూడా ఆకట్టుకుంటోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రీ-ప్రొడక్షన్ దశలోనే ప్రతి సన్నివేశాన్ని, షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా సిద్ధం చేసుకునే ఆయన.. సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత మాత్రం శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసే దర్శకుడిగా పేరొందాడు. 'స్పిరిట్' విషయంలోనూ అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళిక కారణంగానే షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా కొనసాగుతోందని సమాచారం.

## 10న విడుదలవుతున్న లెనిన్

**నేడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్**

అక్కినేని అఖిల్ హీరోగా, అందాల తార భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ కెరీర్‌లో ఎంతో కీలకంగా భావిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలలో మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే విడుదలైన 'లెనిన్' ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్, ఎమోషన్స్, నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ తేదీ, వేదికను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. జూలై 5న తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్‌లో లెనిన్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించనుంది. ఈ ఈవెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

# నేనూ కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నా

**నటి పరిణీత బోర్తకుర్ వెల్లడి**

సినీ ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్‌పై ఎన్నో ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. చాలామంది భయంతో బయటకు చెప్పకుండా మౌనం పాటిస్తుంటే, కొంతమంది మాత్రం సమయం వచ్చినప్పుడు తాము ఎదుర్కొన్న చేదు అనుభవాలను ధైర్యంగా పంచుకుంటున్నారు. తాజాగా ప్రముఖ నటి పరిణీత బోర్తకుర్ కూడా తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఒక షాకింగ్ సంఘటనను బయటపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పరిణీత బోర్తకుర్ సౌత్ సినీ ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలో చేదు అనుభవాలు తాను కూడా ఎదుర్కొన్నానని ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ పరిశ్రమలో ఒక మంచి విషయం కూడా ఉందని, ఒక వ్యక్తి అనుమతి లేకుండా ఎవరూ ఏమీ చేయలేరని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రవర్తన కూడా కీలకంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన కెరీర్ ప్రారంభ దశలో ఒక దక్షిణాది సినిమా కోసం తన ఫొటోలు షార్ట్‌లిస్ట్ అయ్యాయని సమాచారం వచ్చిందని పరిణీత చెప్పారు. ఆ తర్వాత ఆఫీస్‌కు వెళ్లగా అక్కడ మరికొందరు అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. కొంతసేపటి తర్వాత తననే హీరోయిన్‌గా ఎంపిక చేశామని చెప్పి ఒప్పందంపై సంతకం చేయాలని కోరారని వివరించారు. ఆ సమయంలో అంతా సాధారణంగానే అనిపించిందని, సినిమా అవకాశం రావడంతో ఆనందపడ్డానని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ తర్వాత జరిగిన సంఘటన మాత్రం తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనిదని ఆమె చెప్పారు. మొదట తన శరీర కదలికలు తెలుసుకోవాలని దర్శకుడు చెప్పడంతో డ్యాన్స్‌కు సంబంధించిన విషయమే మాట్లాడుతున్నారని భావించానని తెలిపారు. కానీ వెంటనే మన ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఉండాలని కోరుకుంటున్నానని అతను చెప్పడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానన్నారు. అప్పటికి తన వయసు కేవలం 21 ఏళ్లు మాత్రమేనని, భయంతో గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైందని చెప్పారు. వెంటనే అక్కడి నుంచి లేచి నిలబడి తాను ఆ సినిమా చేయనని చెప్పి బయటకు వచ్చేశానని వెల్లడించారు. ఆ సంఘటన తర్వాత వెంటనే తన తండ్రికి ఫోన్ చేసి జరిగిన విషయం మొత్తం చెప్పానని పరిణీత తెలిపారు. తన తండ్రి కూడా సినిమా అవసరం లేదని, వెంటనే ఇంటికి వచ్చేయమని చెప్పారని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆ దర్శకుడు ఫోన్ చేసి ఈ విషయం బయటకు చెప్పొద్దని, తాను కుటుంబానికి పెద్దవాడినని వేడుకున్నాడని వెల్లడించారు. సినిమాలో మంచి పాత్ర ఇస్తానని చెప్పినా, అలాంటి వ్యక్తితో కలిసి పనిచేయడం తనకు ఇష్టం లేదని స్పష్టం చేసి ఆ అవకాశాన్ని పూర్తిగా తిరస్కరించానన్నారు. పని కోసం ఎప్పుడూ అక్రమ మార్గాలను ఆశ్రయించలేదని, కెరీర్ కంటే ఆత్మగౌరవానికే ఎక్కువ విలువ ఇచ్చానని పరిణీత బోర్తకుర్ స్పష్టం చేశారు. ఇక పరిణీత బోర్తకుర్ 'బేపన్నా', 'సావధాన్ ఇండియా', 'గుప్తా బ్రదర్స్', 'ఏక్ థా రాజా ఏక్ థీ రాణి' వంటి పలు టెలివిజన్ షోలతో ప్రేక్షకులకు చేరువయ్యారు.



# నా లైఫ్ పార్ట్‌నర్ సెన్సిబుల్‌గా ఉండాలి



**నటి శ్రీలీల మనోగతం**

టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ అండ్ ఎనర్జిటిక్ బ్యూటీ శ్రీలీల పెళ్లి, రిలేషన్‌షిప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న బ్యూటీ.. తనకు కాబోయే వాడు ఎలా ఉండాలి? తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఎలాంటి క్వాలిటీస్ వెతుకుతుంది? అనే విషయాలపై తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఒక ఇంటర్వ్యూలో శ్రీలీలను రిలేషన్‌షిప్ గురించి అడగగా, తన మనసులోని మాటను పంచుకుంది. తనకు కాబోయే వాడు ముఖ్యంగా మూడు లక్షణాలు కలిగి ఉండాలని స్పష్టం చేసింది. 'నాకు లైఫ్ పార్ట్‌నర్‌గా వచ్చే వ్యక్తి చాలా సెన్సిబుల్‌గా ఉండాలి. అలాగే ఇతరుల భావాలను గౌరవించే సెన్సిటివ్ మనస్తత్వం ఉండాలి. వీటన్నింటితో పాటు మోస్ట్ ఇంపా÷-టï÷ంట్ క్వాలిటీ.. అతనికి మంచి సెన్స్ ఆఫ్ హ్యూమర్ కచ్చితంగా ఉండాలి' అని శ్రీలీల పేర్కొంది. కేవలం లుక్స్ మాత్రమే కాకుండా, వ్యక్తిత్వానికి, ఎదుటివారిని అర్థం చేసుకునే గుణానికే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ బ్యూటీ హింట్ ఇచ్చేసింది. ప్రస్తుతం శ్రీలీల చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గ్లామర్, యాక్టింగ్, అదిరిపోయే డాన్స్‌లతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ ముద్దుగుమ్మ.. రిలేషన్‌షిప్ విషయంలో ఇంత క్లారిటీగా ఉండటంపై ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. శ్రీలీల చెప్పిన క్వాలిటీస్ విన్నాక.. 'బాస్.. ఆ క్వాలిటీస్ మనలో ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోవాల్సిందే' అంటూ నెటిజన్లు, అబ్బాయిలు సోషల్ మీడియాలో సరదా కామెంట్స్ పెడుతున్నారు.